క్లుప్తంగా

వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి



ఆర్మూర్‌టౌన్ : ఎవరైనా మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని షీటీం కానిస్టేబుళ్లు విగ్నేష్, సుమతి అన్నారు. ఆర్మూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో షీ టీం, సైబర్ క్రైం గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్టీ బాలికల వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

ఆర్మూర్‌టౌన్ : కాలేజీ విద్యార్థినుల కోసం ఆర్మూర్‌లో బీసీ, ఎస్టీ బాలికల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో సిబ్బందికి పీడీఎస్‌యూ నాయకులు వినతి పత్రం అందజేశారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, దుర్గాప్రసాద్, వినోద్, సాయి, కృష్ణ, రాజు, వేణు, సాయికుమార్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పెర్కిట్ : ఆర్మూర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం సీఎం కేసీఆర్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటానికి ఐకేపీ గ్రామ సంఘం సహాయకులు క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల వేతనాలను రూ.5,900 నుంచి రూ.8000కు పెంచినందుకు గాను హర్షం వ్యక్తం చేశారు. ఆర్మూర్ సమాఖ్య అధ్యక్షురాలు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వర్ని(మోస్రా) : బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. మోస్రా మండలం తిమ్మాపూర్‌లో మంగళవారం బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి


వర్ని(మోస్రా) : కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని డీసీసీ డెలిగేట్ ప్రవీణ్ గౌడ్ అన్నారు. మంగళవారం మోస్రా మండలం గోవురులో ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. గంగారం, తెలుగు సాయిలు, భూపాల్ రెడ్డి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన




డొంకేశ్వర్(ఆర్మూర్) : పంటల నమోదు ప్రక్రియలో భాగంగా ఆర్మూర్ ఏడీఏ విజయలక్ష్మి మంగళవారం డొంకేశ్వర్ మండలంలో పర్యటించారు. మారంపల్లి గ్రామంలో పంటలను పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా రైతులు ఏయే పంటలు వేశారో మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేశారు. ఏఈవో సంధ్య, రైతులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నవీపేట: మండల కేంద్రంలోని శివాజీచౌక్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఈనెల 8న ఆవిష్కరిస్తున్నట్లు నిర్వహణ కమిటీ ప్రతినిధులు మంగళవారం పేర్కొన్నారు. ఈ మేరకు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ఎంపీ అర్వింద్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మోస్రా సాయారెడ్డి, రాజేందర్‌గౌడ్, కృష్ణ, రాము, గణేష్, అరవింద్ పాల్గొన్నారు.

ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం



వర్ని(మోస్రా) : తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ హిందువులను కించపరుస్తూ మాట్లాడిన తీరుకు నిరసనగా మంగళవారం మోస్రాలో యువకులు ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. రాజకీయంగా ఎదగడం కోసం, ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడితే ఊరుకోనేది లేదని హెచ్చరించారు. మంత్రి తన మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు.

గురువులకు సన్మానం

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

సాక్షి, నెట్‌వర్క్ : ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను, ఆయా పాఠశాలల్లో టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. పలు గ్రామాల్లో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిపూలేకు నివాళులు అర్పించారు.



మాక్లూర్‌లో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు



బోధన్ బీటీ నగర్ జీహెచ్‌ఎస్‌లో..



రుద్రూర్‌లో..



బాల్కొండలో..



ఆర్మూర్ లయన్స్ భవన్‌లో..



బోధన్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో..



మామిడిపల్లి నలంద పాఠశాలలో..



మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



నందిపేటలో..



కోటగిరిలో సావిత్రి బాయి పూలేకు నివాళి

ఇచ్చిన మాటకు కట్టుబడ్డ కేసీఆర్

- రైతుల కోసం భూములమ్మి రుణమాఫీ
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ : రైతులకిచ్చిన మాట కోసం సీఎం కేసీఆర్ భూములమ్మి రుణమాఫీ చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ముప్కాల్ మండలం రెంజర్లలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. తొమ్మిదేళ్లలో రైతుల కోసం రూ.లక్ష 10 కోట్లు ఖర్చు చేసిన రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. అధికారంలో ఉండగ రైతులను హరిగోస పెట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకువస్తానని మాటాలు చెప్పిన ఎంపీ అర్వింద్ పత్తా లేకుండా పోయాడన్నారు. రైతులందరు కేసీఆర్ వైపు ఉండాలని కోరారు.

మరింత అభివృద్ధి చేస్తా..

బాల్కొండ నియోజకవర్గం మీద ముఖ్యమంత్రి కేసీఆర్ దయ ఉందని మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.



రెంజర్లలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ మండలం వన్నెల్(బి), బోదేపల్లి, ముప్కాల్ మండలం రెంజర్లలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో ఏ డిపార్టుమెంట్‌లో లేని రోడ్లను ఆర్‌అండ్‌బీ పరిధిలోకి మార్చి తారు రోడ్లు వేస్తున్నామన్నారు. బాల్కొండ, ముప్కాల్ ఎంపీపీలు లావణ్య, సామ పద్మ, జెడ్పీటీసీలు దాసరి లావణ్య, బద్దం నర్సవ్వ, వైస్ ఎంపీపీలు శ్రీకాంత్, ఆకుల చిన్నరాజన్న, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగులపల్లి భూదేవి, బద్దం రవి, ఆకుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కుమురం భీం విగ్రహావిష్కరణ

బాల్కొండ : ముప్కాల్ మండలం రెంజర్లలో నాయక్‌పోడు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమురం భీం విగ్రహాన్ని మంగళవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కుమురం భీం ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఎంపీపీ సామ పద్మ, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, సర్పంచ్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ మగ్గిడి మోహన్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా ప్రారంభం

రెంజర్లలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. పల్లెల్లో వైద్య సేవలను అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. డీఎంహెచ్‌వో సుదర్శనం, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యాధికారి చంద్రమోహన్ పాల్గొన్నారు.



కుమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

బీఆర్‌ఎస్‌లో చేరిక

వేల్పూర్ : మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం వేల్పూర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద కోమన్‌పల్లి, మెండోరా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పోషకాహారంపై అవగాహన

పెర్కిట్: ఆలూరు మండలం మచ్చర్లలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై సీడీపీవో భార్గవి అవగాహన కల్పించారు. ఏసీడీపీవో జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, గంగమణి, గంగాదేవి పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని రెండో వార్డు రంగాచారి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ నళిని, టీచర్లు అరుంధతి పాల్గొన్నారు.

తల్లిపాలు ఎంతో శ్రేష్టం

నందిపేట్ : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రేఖ అన్నారు. నందిపేటలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం ప్రణాళిక వారోత్సవాలను జరిపారు. సర్పంచ్ సాంబార్ వాణి, ఎంపీటీసీ అరుణ, రాజు, నవనీత, ఏఎన్‌ఎం రేణుక శైలజ జ్యోతి, రోజా, అంగన్‌వాడి టీచర్లు మమత, విజయలక్ష్మి గంగుబాయి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీడీపీవో భార్గవి

అంగన్‌వాడీ టీచర్ల సమ్మె నోటీస్

ఆర్మూర్‌టౌన్/వర్ని/బోధన్ : తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 11 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో సమ్మె నోటీస్ అందజేశారు. వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, అంగన్‌వాడీ టీచర్స్ చంద్రకళ, గోదావరి, రాణి, పుష్పలత, కరుణాదేవి, మంగాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.



మోస్రాలో నోటీస్ అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

సంక్షిప్తం

చెట్టును ఢీకొన్న కారు

ఇందల్వాయి : ఇందల్వాయి–ధర్పల్లి మార్గంలో ధర్పల్లి నుంచి ఇందల్వాయి వైపు వస్తున్న ఓ కారు వెంగల్‌పాడ్ వద్ద సోమవారం రాత్రి చెట్టును ఢీకొట్టింది. అందులో ప్రయాణిస్తున్న వారు నంబర్ ప్లేట్ తీసేసి రాత్రి కారును అక్కడే వదిలేసి మంగళవారం ఉదయమే తీసుకెళ్లారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా తమకేమి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

గోమాతకు అంత్యక్రియలు

వర్ని: మండలంలోని సత్యనారాయణపురంలో గోమాతకు గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం ఉదయం గ్రామ శివారులో ఆవు మృతిచెందగా గుర్తించిన స్థానికులు సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. బీజేపీ నాయకులు నేమాని వీర్రాజు, బోగుల్ల రామారావు, ముత్యాల కృష్ణ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడికి సన్మానం

కమ్మర్‌పల్లి : బాల్కొండ నియోజకవర్గ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌కు చెందిన ఎనుగందుల పూర్ణానందంను కమ్మర్‌పల్లి మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. చౌట్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడితో పాటు, వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఎలిగేటి మధుకర్, ప్రధాన కార్యదర్శి పోతు ధరణికుమార్, కోశాధికారి మామిడాల వినోద్‌కుమార్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మాక్లూర్ ఎస్సైకి..

మాక్లూర్ : ధర్మసమాజ్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు మంగళవారం ఎస్సై సుధీర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ప్రేమ్, శ్రీనివాస్, రమేష్, గంగాధర్, శ్రీహరి, సంపత్, నవీన్, పోశెట్టి పాల్గొన్నారు.

కృష్ణ జన్మాష్టమికి బియ్యం పంపిణీ

మాక్లూర్: ఈ నెల 6న జరిగే శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మంగళవారం బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు పైడి రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు ఆయా గ్రామాల్లో బియ్యంతో పాటు వంట సరుకులను పంపిణీ చేశారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా అనేక గ్రామాల్లో అన్నదానం నిర్వహిస్తున్నందున పైడి రాకేష్‌రెడ్డి బియ్యం, వంట సామాగ్రి కొనుగోలు చేసి గ్రామాల వారిగా పంపిణీ చేశారు. గంగోనే సంతోష్, సురేష్‌నాయక్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

సునీల్‌రెడ్డి పరామర్శ

బాల్కొండ : ముప్కాల్‌కు చెందిన కొమ్ముల సత్యం గుండెపోటుతో, మండలంలో రెంజర్లకు చెందిన ధర్పల్లి చిన్న నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందంతో వారి కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. ముత్యంరెడ్డి, నాగంపేట్ గంగాధర్, గంగాశేషాద్రి, మల్లారెడ్డి, ఆకుల రమేశ్ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల నిరసన

బోధన్: ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని రాకాసిపేట అర్బన్ హెల్త్ సెంటర్, సాలూర పీహెచ్‌సీ ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరసన తెలిపారు. ఆశావర్కర్లు దివ్య, రాజేశ్వరి, కవిత, అరుణ పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

కమ్మర్‌పల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో తమ మద్దతు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికేనని మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన మాదిగ సంఘం 'ఏ' సభ్యులు తీర్మానించారు. మంగళవారం సంఘ సభ్యులు 44 మంది సమావేశమై అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డికే ఓటు వేసి గెలిపించుకుంటామని నిర్ణయించుకున్నారు.

ఆల్ఫోర్స్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ విద్యానగర్ కాలనీలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ సోనీ, పీఈటీ రాజు, ఉపాధ్యాయులు రజిత, స్పందన, తేజస్విని, శిల్ప, జ్యోతి, రేఖ పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

రుద్రూర్: రుద్రూర్‌లో పునఃనిర్మిస్తున్న శ్రీ రామాలయానికి విరాళాలు అందచేయడానికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. నేవి, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్ జవాన్లు పది మంది రూ.11,111 చొప్పున అందజేశారు. మరో ఇద్దరు రూ. 46వేలు అందచేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మాదిగ సంఘం కమిటీ ఎన్నిక



డొంకేశ్వర్(ఆర్మూర్) : డొంకేశ్వర్ మండల మాదిగ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. పదమూడు గ్రామాలకు చెందిన వారితో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో మండల అధ్యక్షులుగా కండెల రమేశ్ మహరాజ్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గంగారాం, గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు మల్లేష్, కోశాధికారిగా గుండంపల్లి బద్రి, సభ్యులుగా సురేశ్, ముత్యం, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

స్వర్ణకారులను ఆదుకోవాలి

నందిపేట్ : తమను ప్రభుత్వం ఆదుకోవాలని మంగళవారం నందిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్వర్ణకారులు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అన్నారం రవీందర్, నవీన్ చారీ, దాము, గణేశ్, పురుషోత్తం చారి, ప్రవీణ్ పాల్గొన్నారు.

వైద్య సేవల్లో తెలంగాణ భేష్

ఎమ్మెల్యే షకీల్

బోధన్‌టౌన్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధునూతన పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి రోగులకు సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ అన్నారు. బోధన్‌లోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నూతన టెక్నాలజీతో ఏర్పాటు ఐదు డయాలసిస్ మిషన్‌లను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. బోధన్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యులు చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆస్పత్రిలో చిన్న, చిన్న మరమ్మతు చేపట్టాలని వైద్యాధికారులు తమ దృష్టికి తీసుకు వచ్చారని, దీనికోసం రూ.ఐదు లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా ఆస్పత్రిని విస్తరించేందుకు పట్టణ శివారులోని శ్రీదర్శనం ఎదుట గల రెండు ఎకరాల స్థలంలో రూ. 50 కోట్లతో భవనాన్ని నిర్మించేందుకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును తీసుకువస్తానని పేర్కొన్నారు.



బోధన్‌లోని జిల్లా ఆస్పత్రిలో డయాలసిస్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

చెక్కుల పంపిణీ

నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.ఏడు కోట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకుంటు అండగా నిలబడుతున్న సీఎం కేసీర్‌ను ప్రజలు రానున్న ఎన్నికల్లో అండగా నిలిచి గెలిపించాలని కోరారు. హౌసింగ్ ఏఈ నాగేశ్వర్ రావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితాయాదవ్, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, రవీందర్ యాదవ్, కౌన్సిలర్‌లు దూప్‌సింగ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన యువకులు

బాల్కొండ : మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన యువకులు మంగళవారం ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, శ్రీనివాస్, కిషన్‌గౌడ్, నర్సారెడ్డి, గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, సంజీవ్, దేవేందర్ పాల్గొన్నారు.



దళితబంధుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

బోధన్ : నియోజకవర్గంలో దళితబంధు, బీసీ, మైనారిటీ బంధు పథకాలను ఎంత మందికి అందించారో ఎమ్మెల్యే షకీల్ శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే షకీల్ ఓటమి భయంతో బీజేపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను చూసి గెలిపించాలని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఆయన ఓటమి భయానికి సంకేతమన్నారు. వచ్చే ఎన్నికల్లో బోధన్‌లో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణాధ్యక్షుడు బాలరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేడపాటి ప్రకాశ్‌రెడ్డి

వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు



రుద్రూర్ : రుద్రూర్ శ్రీ వీరస్వామిభద్ర స్వామి ఆలయాన్ని మంగళవారం రాత్రి బసవలింగ అవదూత మహరాజ్ సందర్శించి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకుని బైండ్ల బాల్‌రాజ్ మహరాజ్ ఆధ్వర్యంలో ఆలయంలో నిత్య భగవద్గీత పారాయణం కొనసాగుతోంది. ఇందులో భాగంగా స్వామి ఆలయాన్ని సందర్శించారు.

అయ్యప్ప మాసపూజోత్సవం



బాల్కొండ : బాల్కొండలోని అయ్యప్ప ఆలయంలో మంగళవారం గణేశ్ మారుతి జోషి ఆధ్వర్యంలో మాసపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణంలో అన్నదానం చేశారు.

నందిపేట్‌లో 'గడప గడపకు కేసీఆర్'



నందిపేట్: నందిపేట్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గడపగడపకు కేసీఆర్ గడపగడపకు జీవన్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ పథకాల ను వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నాగ శివ, ఉమ్మడ అశోక్, ఎద్దిగారి దినేష్, దీపక్, మచ్చర్ల సతీష్, నరేష్, దర్వాడి అశోక్, గంధం రాజశేఖర్, గంధం సాయిలు, తలవేద రాజేందర్ పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	జైలర్ (తెలుగు)- 12.40 లవ్ ఆల్ (తెలుగు) - 4.05, బెదురులంక (తెలుగు)-7.00, 10.10
స్క్రీన్-2 –	ఖుషి (తెలుగు) - 11.45, 3.10, 6.35, 10.00
స్క్రీన్-3 –	బెదురులంక (తెలుగు) - 11.45, 2.55 ఖుషి (తెలుగు) 6.05, 9.30
స్క్రీన్-4 –	జైలర్ (తెలుగు)- 11.30,2.55, 6.20, 9.45